రూ. 1.58 కోట్లతో ఇంటింటికి కుళాయి

- సమస్యల పరిష్కారానికి చర్యలు
- మంత్రి జోగి రమేష్
- నాగేశ్వరరావుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం



నాగేశ్వరరావుపేటలో కళ్లాల్లో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న మంత్రి జోగి రమేష్

బంటుమిల్లి: పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి జల్ జీవన్ మిషన్ పథకంలో రూ. 1.58 కోట్లతో ఇంటింటికి కుళాయి ద్వారా శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. మండల పరిధిలోని నాగేశ్వరరావుపేట పంచాయతీలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి వారు పొందిన లబ్ధితో ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ గతంలో ఏ రాష్ట్రంలోనూ ఇలా పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేసిన చరిత్రలేదన్నారు. తొలిసారి జగనన్నతోనే ఇది సాధ్యపడిందని చెప్పారు. రాష్ట్రానికి జగనన్న అవసరాన్ని వివరించారు. పంచాయతీ పరిధిలోని నాగేశ్వరరావుపేట, జానకీరామపురం, లక్ష్మీనారాయణపురం, గార్లగుంట గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేసిన మేలులను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య ప్రధానంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన నాగేశ్వరరావుపేటకు రూ. 49.50 లక్షలు, జానకీరామపురానికి రూ. 29.70 లక్షలు, లక్ష్మీనారాయణపురంరూ. 39.60 లక్షలు , గార్లగుంట గ్రామాలకు రూ. 39.60 లక్షలు మొత్తం రూ. 1.58 కోట్లు కేటాయించామని, ఈ నిధులతో ఇంటింటికి కుళాయి ఇచ్చి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ పరిధిలో అంతర్గత డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. పలువురు వృద్ధులను పలుకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకునున్నారు. 2024 జనవరి నుంచి రూ. 3 వేలు పింఛన్ ఇస్తారని చెప్పారు.



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న మంత్రి జోగి రమేష్

రైతులను ఆదుకుంటాం

పలు చోట్ల వరి కళ్లాలను మంత్రి పరిశీలించారు. రైతులతో ఆయన రైతులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 6,800 ఇన్‌పుట్ సబ్సిడీగా ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో పంట కోసం 80 శాతం రాయితీపై ప్రభుత్వం మంజూరు చేసిన మినుము విత్తనాలను ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి మంత్రి పంపిణీని ప్రారంభించారు. జానకీరామపురం కాలనీకి ఉన్న ఫుట్ బ్రిడ్జిని తొలగించి పెద్ద వంతెన నిర్మించాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే స్పందించిన ఆయన సుమారు రూ. 7 లక్షల అంచనాలతో వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుజ్ఞానం మహేష్, ఎంపీటీసీ తిరుపతమ్మ, తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, ఎంపీడీఓ జె. స్వర్ణభారతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం..

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం 23వ డివిజన్ ఉల్లింగిపాలెం ఎస్సీ కాలనీలో నిర్వహించారు. నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదాతో కలిసి కిట్టు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కిట్టు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి పలు పథకాల ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మేలు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మాజీ డెప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, కార్పొరేటర్లు గాజుల శ్రీదేవి, మిరియాల నాగబసవపూర్ణ, రాసంశెట్టి వాణిశ్రీ, కో–ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసి, వైఎస్సార్ సీపీ నాయకులు బందెల థామస్ నోబుల్, మొహమ్మద్ రఫీ, బ్యాగుల రమేష్, సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు కలపాల దినేష్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పేర్ని కిట్టు

59 మందికి నేత్ర వైద్య పరీక్షలు



చల్లపల్లి: అంధత్వ నివారణకు లయన్స్ క్లబ్ కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ జిల్లా నాయకుడు నర్రా సాయిబాబు అన్నారు. క్లబ్ కార్యదర్శి రాయపాటి రాధాకృష్ణ ఆర్థిక సహకారంతో శనివారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యులు 59 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో పది మందిని ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు, ఎంవీ కృష్ణారావు, కె.సుధాకరరావు, తగిరిశ సాంబశివరావు పర్యవేక్షించారు.

మహేష్‌కు నాగిరెడ్డి పరామర్శ



కృత్తివెన్ను: కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పిన్నింటి మహేష్‌ను రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి శనివారం పరామర్శించారు. మహేష్ తండ్రి సీతారామారావు ఇటీవల మృతి చెందారు. మండలంలోని మునిపెడ గ్రామంలో నివాసముంటున్న మహేష్, ఆయన సోదరుడు సతీష్‌లతో పాటు కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. సీతారామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా సంఘం జిల్లా సభ్యుడు పట్టపు నాని, నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా భక్తపాల్



అవనిగడ్డ: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఘంటసాల శివారు పెదగూడెంకు చెందిన కొడాలి భక్తపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తనకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకి, రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



మచిలీపట్నంటౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. శుక్ర, శనివారాల్లో స్థానిక బచ్చుపేటలోని మహతి కల్యాణ వేదికపై పిల్లలు, పెద్దలకు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసాపత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. పరిషత్ కన్వీనర్ తురగ ప్రసాద్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, డీవైఈఓ యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

6వ తరగతికి చెందిన టి. మేధశ్రీ, నీతిక సాయిశ్రీ, 7వ తరగతికి చెందిన జి. నాగేష్ పవన్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, 8వ తరగతికి చెందిన టి. శయనశ్రీ, వై. అరవింద్, వై. జానుశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. పెద్దల విభాగంలో ఆర్. స్వాతి, ఎల్. దేవిరత్నం, టి. సమర్థ ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు.

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు

అవనిగడ్డ: స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం నుంచి ధనుర్మాసోత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు తెలిపారు. ప్రతి రోజూ స్వామి వారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకారాలు, అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు. ధనుర్మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో, గీతా మందిరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కుల గణన పారదర్శకంగా చేయాలి

పెడన: కుల గణన ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రాజులపాటి అచ్యుతరావు అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో కుల గణనపై ప్రజాప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుల గణన సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై ప్రతి పంచాయతీ పరిధిలో ముందుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బందికి దిశానిర్దేశం చేయాలన్నారు. ఎంపీడీఓ వి. రెడ్డయ్య మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం పెడన మండల అధ్యక్షుడు దావు భైరవలింగం, వైఎస్సార్ సీపీ నాయకులు కొండవీటి నాగబాబు, గరికపాటి వెంకట రామానాయుడు, డెప్యూటీ తహసీల్దార్ కె. పూర్ణచంద్రరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు మంత్రి కొట్టు సత్యనారాయణ రాక

మోపిదేవి: రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి సోమవారం విచ్చేస్తారని ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సోమవారం సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాల్లో మంత్రి సత్యనారాయణ పాల్గొంటారని చెప్పారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అనంతరం గ్రామానికి ఇరువైపులా ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు, అన్నదానం, విశ్రాంతి శాల ప్రారంభోత్సవంతో పాటు పుష్కరిణి వద్ద షాపింగ్ కాంప్లెక్స్, రూములు, డ్రెయినేజీ పనులు, ఎస్ఎస్ క్యూలైన్స్‌కు శంకుస్థాపన చేస్తారని వివరించారు.

పొలాల పరిశీలన

కోడూరు: మిచాంగ్ తుపానుకు దెబ్బతిన్న వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని ఏడీఏ జేఎస్ జయప్రద అన్నారు. మండలంలోని ఇరాలి, దింటిమెరక ప్రాంతాల్లో వర్షం, ఈదురుగాలుల తీవ్రతకు దెబ్బతిన్న వరిపొలాలను శనివారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మండల వ్యవసాయాధికారులు పూర్తిస్థాయిలో పంట నష్టానికి సంబంధించి ఎన్యూమరేషన్‌ను చేస్తున్నారని చెప్పారు. కోత దశ, కోసి పనలపై ఉన్న పంటకు అధికంగా నష్టం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఏఈ శ్రీధర్, ఏఈఓ సురేష్, వీఏఏలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వైఎస్సార్ సీపీ యువజన విభాగంగా జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శనివారం 11వ డివిజన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పేర్ని కిట్టు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలను ఆదుకునేందుకు అవసరమైన సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడంతో ఆయా వర్గాల కుటుంబాల్లో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. విద్య, వైద్య రంగాల ద్వారా ఆయా వర్గాలకు మేలు జరిగిందని వివరించారు. పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డులను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, కార్పొరేటర్లు గూడవల్లి నాగమణి, మన్నే శారద, షేక్ ముంతాజ్‌బేగం, శ్రీరాం చిన్నా, పల్లి సింహాచలం, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గూడవల్లి నాగరాజు, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, కో–ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మొహమ్మద్ సాహెబ్, గాజుల భగవాన్, మన్నే శేషారావు పాల్గొన్నారు.



బందరు 11వ డివిజన్‌లో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం



ఆలయ ప్రధాన ద్వారం వద్ద విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన స్వామి వారి ప్రతిమ



స్వామివారికి పూజలు, అభిషేకాలు చేస్తున్న అర్చకుడు

మచిలీపట్నంటౌన్: నగరంలోని పలు వైష్ణవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్థానిక రాబర్ట్‌సన్‌పేటలోని రంగనాయక స్వామి వారి దేవస్థానంలో తెల్లవారుజామున తిరుప్పావై సేవా కాలం అనంతరం ఉదయం వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ముఖద్వారం వద్ద స్వామివారి విద్యుత్ దీపాల ప్రతిమను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు పర్యవేక్షించారు. ఆదివారం నుంచి బలరామునిపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజూ నిత్య తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, ప్రసాద వినియోగం, ఉభయ దాతల కోసం నీరాజన, మంత్రపుష్పం, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

ఇద్దరు చైన్‌స్నాచర్ల అరెస్ట్



విలేకరుల సమావేశంలో చైన్‌స్నాచర్లతో హనుమాన్‌జంక్షన్ సీఐ, ఆత్కూరు ఎస్‌ఐ

ఉంగుటూరు: చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఆత్కూరు పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో హనుమాన్‌జంక్షన్ సీఐ ఎ.నవీన్ నరసింహమూర్తి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆత్కూరు గ్రామంలో ఈ నెల 11న ముగ్గిరాల అనూష ఓ ప్రైవేటు కంపెనీలో పని ముగించుకుని ఇంటికి నడుచుకుంటూ వెళుతోంది. నయార పెట్రోల్ బంకు సమీపంలో జాతీయ రహదారి సర్వీసు రోడ్డు నుంచి సిమెంటు రోడ్డులోకి ఒంటరిగా వెళుతున్న సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో నానుతాడు తెంచుకుని అప్పటికే అక్కడ బైక్ పైన సిద్ధంగా ఉన్న వ్యక్తితో కలిసి పారిపోయారు. అదే రోజు ఆమె ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో ఆత్కూరు ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు గన్నవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్య నేతృత్వంలో హనుమాన్‌జంక్షన్ సీఐ నవీన్, ఆత్కూరు ఎస్‌ఐ సూర్యశ్రీనివాస్ మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. గన్నవరం మండలం చిన్న అవుటపల్లిలో జాతీయ రహదారిపై శనివారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించడాన్ని గమనించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా వారు హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌కు చెందిన పీతాంబరం మాధవ కృష్ణ(26), గుంపన వెంకటరమణ(26)గా గుర్తించారు. వారిద్దరూ గతంలో కూడా హనుమాన్‌జంక్షన్‌లో చైన్‌స్నాచింగ్ చేసినట్టు, ఈ నెలలో ఏలూరు, రాజమండ్రి, తుని ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు విచారణలో తెలుసుకున్నారు. నిందితుల వద్ద నుంచి ఒక యమహా బైక్, 2 సెల్‌ఫోన్లు, ఒక బంగారపు నానుతాడు, ఒక చాకును స్వాధీనపరచుకున్నట్లు పోలీసులు తెలిపారు. గన్నవరం 11వ అదనపు మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో నిందితులను హాజరు పరిచారు.

దివ్యాంగులకు ప్రభుత్వం చేయూత

మొవ్వ: ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ప్రభుత్వం చేయూత ఇచ్చి ఆదుకుంటుందని ఎంపీపీ కొండేటి ఇందిర అన్నారు. మొవ్వ గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలోని భవిత తరగతి గదిలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగుల్లో తెలివి తేటలను వెలికి తీసి ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు భవిత తరగతులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు అన్నారు. సీడీపీఓ పి.భానుమతి, ఐఈఆర్‌టీ వాణిశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. క్రీడల్లో, విద్యలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సింహాద్రి పరామర్శ



సాంబశివరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

కోసూరువారిపాలెం(మోపిదేవి): కోసూరు వారిపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు కోసూరు సాంబశివరావును అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శనివారం పరామర్శించారు. సాంబశివరావు అల్లుడు రేణుకయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్ బాబు, మండల యూత్ కన్వీనర్ బచ్చు దిలీప్, ఉప సర్పంచ్ కోసూరు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం

పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. స్థానిక బచ్చుపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రూ. 36.56 లక్షల వ్యయంతో నూతన కార్యాలయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన ఆయన చేశారు. బందరుకోటలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 12.50 లక్షలతో మూడు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, 23వ డివిజన్ ఉల్లింగిపాలెం ఎస్సీ కాలనీ రోడ్డులో రూ. 6.06 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న కల్వర్టు పనులకు మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మతో కలిసి పేర్ని కిట్టు శంకుస్థాపన చేశారు. కిట్టు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గాజుల శ్రీదేవి, మన్నే శారద, రాసంశెట్టి వాణిశ్రీ, మాచవరపు రాంప్రసాద్, డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతతో బహుళ ప్రయోజనాలు



ముస్తాబాదలో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై ప్రచారం చేస్తున్న కళాకారులు

గన్నవరంరూరల్: ప్రజల్లో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన పెరగాలని ముస్తాబాద సహకార బ్యాంకు చైర్‌పర్సన్ మేడసాని శ్రీనివాస చౌదరి అన్నారు. స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం ముస్తాబాద, సావరగూడెం గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, నాబార్డు సంయుక్తంగా ప్రజల్లో అవగాహన పెంచటం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్న రుణ సౌకర్యాలు, పొదుపు ఖాతాల నిర్వహణపై లాభాలను వివరించాలని ప్రచార జాత కళాకారులకు సూచించారు. పీఎం జీవనజ్యోతి, బీమా, సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, ఏటీఎం రూపే అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. కళాకారులు పాటల ద్వారా, నాటికల ద్వారా సహకార బ్యాంకు ప్రయోజనాలను తెలియజేశారు.

క్రీడా పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



పతకాలతో వాసవి పాలిటెక్నిక్ విద్యార్థినులు

పెడన: నందమూరు శ్రీ వాసవి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు వివిధ ఆటల పోటీల్లో పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వీకే ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ అంతర కళాశాలల ఆటల పోటీలు మూడు రోజులుగా జరిగాయి. డిస్కస్ త్రోలో డి. యశ్వంతి స్వర్ణపతకం, ఆర్. శిరీష రజత పతకం సాధించారన్నారు. షార్ట్ పుట్‌లో డి. దివ్యధాత్రి రజతం, ఆర్. శిరీష కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. 4.100 మీటర్ల పరుగుపందెం రిలే విభాగంలో వై. బోనిక, సీహెచ్ గాయత్రి, ఆర్. రేఖ, ఎం. నీలిమా రజత పతకం సాధించారన్నారు. అలాగే వంద మీటర్ల రన్నింగ్ విభాగంలో వై. బోనిక రజతం సాధించిందన్నారు. టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో పి. మైథిలి రజతం, డబుల్స్‌లో పి. మైథిలి, ఎస్‌డీ ముస్కిరా రజత పతకం సాధించారని చెప్పారు. హైజంప్‌లో జి. దుర్గా కాంస్య, ఖోఖోలో వాసవి విద్యార్థినులు రజతం కైవసం చేసుకున్నా రని వివరించారు. విద్యార్థినిలను, కోచ్ రమేష్‌ను కళాశాల చైర్మన్ గుడివాడ ప్రసాద్, కార్యదర్శి తాడేపల్లి మెహర్‌బాబా, కరస్పాండెంట్ కుమార్‌బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు బాబా, సాయి తదితరులు అభినందించారు.

వెంకు మాస్టారుకు సన్మానం



వెంకు మాస్టారును సన్మానిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన చిన్నాపురానికి చెందిన విట్టంశెట్టి వెంకు మాస్టారును ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతి థిగృహంలో ఎమ్మెల్యే పేర్ని నానిని కలిసిన వెంకు మాస్టారు ను ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. చేనేత విభాగం రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా ఆ వర్గానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న చేయూతను వివరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన వెంకు మాస్టారుకు సూచించారు.

జాతీయ కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక



వాగ్దేవిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గుడివాడ టౌన్: స్థానిక నలంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని వి.వాగ్దేవి ఢిల్లీలో జరగనున్న జాతీయ కళా ఉత్సవ్ పోటీలకు అర్హత సాధించింది. శనివారం పాఠశాలలో జాతీయ పోటీలకు అర్హత సాధించిన వాగ్దేవిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని పీఎల్ స్రవంతి మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీల్లో విజయవాడలో జరిగిన కళా ఉత్సవ్–2023లో పాఠశాల ఉపాధ్యాయులు పీవీ సత్యనారాయణ రచించి దర్శకత్వం వహించిన మందరగా ఏకపాత్రాభినయ ప్రదర్శనకు వాగ్దేవి మొదటి బహుమతి సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అవసరాలకు రూ.80 వేలతో జెట్ మోటారు ఏర్పాటు చేసిన మాజీ కరస్పాండెంట్ నర్రా పద్మజను పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు జెడ్పీ స్కూల్ విద్యార్థిని



సుప్రియను అభినందిస్తున్న హెచ్‌ఎం కేశవనారాయణ, పీడీ నారాయణ

పమిడిముక్కల: పమిడిముక్కల జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని తలశిల సుప్రియ హాకీ పోటీలో ప్రతిభ చూపింది. చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఇటీవల జరిగిన 14 ఏళ్లలోపు బాలబాలికల విభాగం రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం కేశవనారాయణ తెలిపారు. ఈ నెల 25 నుంచి రాజస్థాన్‌లో జరుగనున్న జాతీయ పోటీల్లో పాల్గొంటుందన్నారు. హైస్కూల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని సుప్రియను, శిక్షణ ఇచ్చిన పీడీ నారాయణను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.